# ఉపాధి హామీని నిర్వీర్యం చేసే కుట్ర

- స్కీమ్ ను మార్చడమంటే పేదల పొట్ట కొట్టడమే
- కేంద్రం తన నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలి
- లేదంటే మోదీ సర్కార్ పై పోరాటం తప్పదు
- మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు
- మెదక్ కలెక్టరేట్ ఎదుట కాంగ్రెస్ ధర్నా

7



తెలుగు డిజిటల్ దినపత్రిక
సిరి
...People Voice | www.siridaily.com
శుక్రవారం, డిసెంబర్ 19, 2025 | సంపుటి-2 సంచిక-5 పేజీలు-10
The Largest Readers Local Digital Daily





# రెండేళ్లలో మళ్లీ వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే

## కాంగ్రెస్ వచ్చింది.. కష్టాలు తెచ్చింది

- తెలంగాణలో తుగ్లక్ పాలన సాగుతోంది
- రైతులకు యాప్ లు, మ్యాప్ లు కాదు..నీళ్ళు, ఎరువులు కావాలి
- కాంగ్రెస్, బీజేపీ లు రెండూ రైతు వ్యతిరేక ప్రభుత్వాలే
- రేవంత్ సర్కార్ పై మాజీ మంత్రి హరీష్ రావు ఫైర్

4

- పల్లె ప్రజలు సీఎం రేవంత్ కు దిమ్మతిరిగే తీర్పునిచ్చారు
- అందాల పోటీల కోసం వందల కోట్లు ఖర్చు చేశారు
- రుణమాఫీకి, పెన్షన్లకు డబ్బులు ఇవ్వట్లేదు
- బీఆర్ఎస్ సర్పంచుల గెలుపు మామూలు కాదు..
- మాజీ మంత్రి హరీష్ రావు

3



రెండేళ్లలో మళ్ళీ వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమేనని, ప్రజలంతా కేసీఆర్ కావాలని కోరుకుంటున్నారని మాజీ మంత్రి హరీష్ రావు తెలిపారు. సర్పంచ్ ఎన్నికల్లో పల్లె ప్రజలు సీఎం రేవంత్ కు దిమ్మతిరిగే తీర్పునిచ్చారన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నా బీఆర్ఎస్ 40 శాతం సర్పంచ్ స్థానాలను గెలవడం.. రేవంత్ రెడ్డి పతనానికి, పల్లె ప్రజల తిరుగుబాటు నిదర్శనమన్నారు. బుధవారం మెదక్ లోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో నూతనంగా గెలుపొందిన సర్పంచులకు సన్మాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తూ రేవంత్ రెడ్డి జిల్లాల్లో తిరిగినా.. తెలంగాణ జనం ఆయనను బండకేసి కొట్టారన్నారు. ఓట్ల కోసం పోలింగ్ బూత్ ల దగ్గర కుర్చీలు వేసుకుని వంగి వంగి దండాలు పెట్టే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు.. యూరియా కష్టాలపై, గురుకులాల్లో పురుగుల అన్నంపై ఎందుకు కుర్చీ వేసుకుని నిలదీయలేదని ప్రశ్నించారు. పెన్షన్లు, రుణమాఫీకి పైసలు లేవు కానీ.. మెస్సీ కోసం, అందాల పోటీల కోసం రేవంత్ రెడ్డి వందల కోట్లు ఖర్చు చేశాడని ఆరోపించారు. రెండేళ్లలో మళ్ళీ వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే.. సచివాలయం పైన ఎగిరేది గులాబీ జెండానేన్నారు. గెలిచిన సభ్యులందరికీ శిరస్సు వంచి అభినందనలు, ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఏ రాష్ట్రంలోనైనా రూలింగ్ పార్టీ సర్పంచ్ లు 80 నుండి 90 శాతం గెలుస్తారని కాంగ్రెస్ అధికారంలో ఉంటే బీఆర్ఎస్ పార్టీ 40 శాతం సర్పంచ్లను గెలిచిందన్నారు. అంటే ఇది దేనికి సంకేతమని ప్రశ్నించారు.

మెదక్ ప్రతినిధి, (సిరి న్యూస్)



సిరి ఎఫెక్ట్

## రోడ్డు పక్కన స్తంభాలు తొలగించేందుకు అధికారుల సర్వే

- సిరి కథనానికి స్పందించిన ఆర్ అండ్ బీ అధికారులు

7

# మరో కార్మికుడు మృతి

- ఎమ్మెస్ అగర్వాల్ స్టీల్ పరిశ్రమను సందర్శించిన సిపిఎం నాయకులు
- కంపెనీపై చర్యలు తీసుకోవాలి.
- యజమానిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి
- కలెక్టర్ కు ఫిర్యాదు
- గ్రామస్తుల ఆందోళన.. ధర్నా..

2



మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం చెట్ల గౌరారం, రంగాయిపల్లి గ్రామపంచాయతీల మధ్య ఉన్న ఎమ్మెస్ అగర్వాల్ స్టీల్ పరిశ్రమలో జరిగిన ఘటనలో గాయాలపాలైన మరో కార్మికుడు మృతి చెందాడు. ఈ దుర్ఘటన విన్న గ్రామస్తులు గురువారం పరిశ్రమ ముందు ఆందోళనకు దిగి ధర్నా చేపట్టారు. ఈ పరిశ్రమ వల్ల తమ గ్రామాలలో ప్రజలు భయాందోళన చెందుతున్నారని గ్రామస్తుల ఆరోపించారు. తక్షణమే పరిశ్రమను మూసివేసి యజమానులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, అధికారులను కోరుతున్నారు.

మనోహరాబాద్, (సిరి న్యూస్)

## గీతంలో అంతరిక్ష శాస్త్రం, రక్షణ సాంకేతికతపై జాతీయ సెమినార్ ప్రారంభం

- ముఖ్యఅతిథిగా పాల్గొని, కీలకోపన్యాసం చేసిన డీఆర్ డీవో పూర్వ శాస్త్రవేత్త డాక్టర్ రామగురు



9







- ఎమ్మెస్ అగర్వాల్ స్టీల్ పరిశ్రమను సందర్శించిన సిపిఎం నాయకులు
- కంపెనీపై చర్యలు తీసుకోవాలి..
- యజమానిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి
- కలెక్టర్ కు ఫిర్యాదు
- గ్రామస్తుల ఆందోళన.. ధర్నా..

# మరో కార్మికుడు మృతి

**మనోహరాబాద్, డిసెంబర్ 18 (సిరి న్యూస్) :** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం చెట్ల గౌరారం, రంగాయిపల్లి గ్రామపంచాయతీల మధ్య ఉన్న ఎమ్మెస్ అగర్వాల్ స్టీల్ పరిశ్రమలో జరిగిన ఘటనలో గాయాల పాలైన మరో కార్మికుడు మృతి చెందాడు. ఈ దుర్ఘటన విన్న గ్రామస్తులు గురువారం పరిశ్రమ ముందు ఆందోళనకు దిగి ధర్నా చేపట్టారు. ఈ పరిశ్రమ వల్ల తమ గ్రామాలలో ప్రజలు భయాందోళన చెందుతున్నారని గ్రామస్తుల ఆరోపించారు. ఈ పరిశ్రమ ద్వారా వచ్చే కెమికల్ నీటితో భూగర్భ జలాలు కలుషితమై ఇబ్బందిగా మారిందన్నారు. వాయు శబ్దంతో పాటు పరిశ్రమ గొట్టాల నుండి వెదజల్లే పొగ గ్రామములో చెలరేగి దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నామని ఆరోపించారు. తక్షణమే పరిశ్రమను మూసివేసి యజమానులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, అధికారులను కోరుతున్నారు. గత సోమవారం ఎమ్మెస్ అగర్వాల్ స్టీల్ పరిశ్రమలో ఇనుము కలిగించే బట్టి పేలిపోవడంతో అక్కడే పని చేస్తున్న ఒక కార్మికుడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ దుర్ఘటనలో బీహార్ కు చెందిన మరో కార్మికుడు రాజేష్ పాండే కు తీవ్ర గాయాలయ్యాయి. అతని ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం అర్ధరాత్రి మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు పరిశ్రమ వద్ద ఆందోళన చేపట్టారు. అలాగే సిపిఎం రాష్ట్ర, జిల్లా నాయకులు సందర్శించారు. గత బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజును కలిసి పరిశ్రమపై చర్యలు తీసుకొని యజమానిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని కోరారు. పరిశ్రమను సందర్శించి వివరాలు సేకరించారు. తక్షణమే సంబంధిత శాఖ అధికారులు పరిశ్రమపై చర్యలు తీసుకొని యజమానులపై కేసుల నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మృతిచెందిన కార్మికులకు ఒక్కో కుటుంబానికి లక్ష రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.




# ఎమ్మెస్ అగర్వాల్ పరిశ్రమ యాజమాన్యం దుర్మార్గమైంది

- చట్టావ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వైనం
- ప్రమాదాలు జరుగుతుంటే కార్మిక శాఖ మంత్రికి కన్పించడం లేదా
- ప్రమాద స్థలాన్ని సందర్శనకు అంగీకరించని యాజమాన్యం
- కార్మికులకు న్యాయం జరిగే వరకు యాజమాన్యాన్ని వదిలిపెట్టం
- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య

**మనోహరాబాద్, డిసెంబర్ 18 (సిరి న్యూస్) :** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల పరిధిలోని రంగయపల్లి , చెట్లగౌరారం గ్రామ పంచాయతీల లో గల ఏం ఎస్ అగర్వాల్ స్టీల్ పరిశ్రమ యాజమాన్యం చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతుందని, కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ఏం ఎస్ అగర్వాల్ యాజమాన్యాన్ని శిక్షించే వరకు ఉద్యమం చేస్తామని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్. వీరయ్య హేచ్చరించారు. గత సోమవారం పరిశ్రమలో ఇనుము కలిగించే బట్టి ఒక కార్మికుడు అక్కడికక్కడే కాలిపోయి చనిపోయాడు. మరో కార్మికునికి తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు. బీహార్ కు చెందిన రాజేష్ పాండే అనే కార్మికుడు చికిత్స పొందుతూ బుధవారం అర్ధరాత్రి చనిపోయాడు. గురువారం ఈ విషయం తెలుసుకున్న సీఐటీయూ రాష్ట్ర ప్రతినిధి బృందం పరిశ్రమను సందర్శించి గేటు బయట కార్మికులతో మాట్లాడారు. పరిశ్రమ గెట్ ముందు ధర్నా నిర్వహించి యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వీరయ్య ఆయన మాట్లాడుతూ పరిశ్రమలో ప్రమాద స్థలాన్ని సందర్శించడానికి యాజ మాన్యం నిరకరించడం అనేక అనుమానాలకు తావిస్తుందని అన్నారు. ప్రమాదం జరగడంలో యాజమాన్యం వైపు ఎలాంటి పొరపాట్లు లేవని కప్పిపుచ్చుకుంటున్నారని అన్నారు. అన్ని సక్రమంగా ఉంటే ప్రమాద స్థలాన్ని ఎందుకు సందర్శించనియడం లేదని మండిపడ్డారు. యాజమాన్యం చాలా దుర్మార్గంగా వ్యవహారిస్తుందని అన్నారు. ప్రమాదంలో ఇద్దరు కార్మికులు చనిపోతే యాజమాన్యం స్పందించిన తీరు అన్యాయంగా ఉందని ఆరోపించారు. ప్రమాదం జరిగి కార్మికులు చనిపోయిన ఏమాత్రం సంబంధం లేనట్లు పరిశ్రమలో ఉత్పత్తి యాడేచ్చగా చెస్తుందని, కార్మికుల ప్రాణాల కంటే లాభాలే ముఖ్యమా అని ప్రశించారు.ప్రమాద వివరాలు చెప్పడానికి యాజమాన్యానికి ఎందుకు అంత భయమని అన్నారు. జిల్లా కలెక్టర్, కార్మిక శాఖ అధికారులు యాజమాన్యం కోసం పని చేస్తున్నారా లేక కార్మికుల సంక్షేమనికి ఉన్నారా అని అన్నారు. ప్రమాదం జరిగి కార్మికులు చనిపోతే కార్మిక శాఖ మంత్రి ఎందుకు స్పందించలేదని అన్నారు. కనీస వేతనం అమలు చేయకుండా కార్మికులతో యాజమాన్యం వెట్టిచాకిరీచేయిస్తుందని అన్నారు. ప్రమాదంలో ఎంత మందికి గాయాలు అయ్యాయ్యో ప్రకటించాలని డిమాండ్ చేశారు.బీహార్, ఒరిస్సా, ఉత్తర ప్రదేశ్, రాష్ట్రల నుండి సుమారు 1500 మంది వలస కార్మికులు పరిశ్రమలలో పనిచేస్తున్నారని అన్నారు. కంపెనీ యాజమాన్యం కార్మికులను కనీసం మనుషులుగా కూడా చూడడం లేదని అన్నారు.కంపెనీలో మనుషులు చనిపోతుంటే యాజమాన్యం వ్యవహరించిన తీరు చాలా అన్యాయంగా ఉందని అన్నారు. చట్టాలను అమలు చేయకుండా కార్మికుల శ్రమను దోచుకునే హక్కు యాజమాన్యానికి ఎక్కడిదని అన్నారు. అగర్వాల్ పరిశ్రమలో పని చేస్తున్న కార్మికులకు న్యాయం జరిగే వరకు సీఐటీయూ పోరాడుతుందని అన్నారు. మరణించిన కార్మికుల కుటుంబాలకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని హేచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అడివయ్య, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి ఎస్ రావు, జిల్లా అధ్యక్షులు బాలమణి కార్యదర్శి ఏ మల్లేశం, ఉపాధ్యక్షులు ఏ మహేందర్ రెడ్డి, కోశాధికారి నర్సమ్మ, సహాయ కార్యదర్శులు సంతోష్, అసిఫ్, రాష్ట్ర ఆర్గనైసింగ్ కార్యదర్శి గుడాల రవీంద్ర ప్రసాద్, ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి అజయ్ తదితరులు పాల్గొన్నారు.





- పల్లె ప్రజలు సీఎం రేవంత్ కు దిమ్మతిరిగే తీర్పునిచ్చారు
- అందాల పోటీల కోసం వందల కోట్లు ఖర్చు చేశారు
- రుణమాఫీకి, పెన్షన్లకు డబ్బులు ఇవ్వట్లేదు
- బీఆర్ఎస్ సర్పంచుల గెలుపు మామూలు కాదు.. మీకు అండగా ఉంటా..
- మాజీ మంత్రి హరీష్ రావు

# రెండేళ్లలో మళ్లీ వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే

**మెదక్ ప్రతినిధి, డిసెంబర్ 18 (సిరి న్యూస్) :** రెండేళ్లలో మళ్ళీ వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమేనని, ప్రజలంతా కెసిఆర్ కావాలని కోరుకుంటున్నారని మాజీ మంత్రి హరీష్ రావు తెలిపారు. సర్పంచ్ ఎన్నికల్లో పల్లె ప్రజలు సీఎం రేవంత్ కు దిమ్మతిరిగే తీర్పునిచ్చారన్నారు.కాంగ్రెస్ అధికారంలో ఉన్నా బీఆర్ఎస్ 40 శాతం సర్పంచ్ స్థానాలను గెలవడం.. రేవంత్ రెడ్డి పతనానికి, పల్లె ప్రజల తిరుగుబాటు నిదర్శనమన్నారు.బుధవారం మెదక్ లోని బిఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో నూతనంగా గెలుపొందిన సర్పంచులకు సన్మాన కార్యక్రమం లో పాల్గొని మాట్లాడారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తూ రేవంత్ రెడ్డి జిల్లాల్లో తిరిగినా.. తెలంగాణ జనం ఆయనను బండకేసి కొట్టారన్నారు. ఓట్ల కోసం పోలింగ్ బూత్‌ల దగ్గర కుర్చీలు వేసుకుని వంగి వంగి దండాలు పెట్టే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు.. యూరియా కష్టాలపై, గురుకులాల్లో పురుగుల అన్నంపై ఎందుకు కుర్చీ వేసుకుని నిలదీయలేదని ప్రశ్నించారు. పెన్షన్లు, రుణమాఫీకి పైసలు లేవు కానీ.. మెస్సీ కోసం, అందాల పోటీల కోసం రేవంత్ రెడ్డి వందల కోట్లు ఖర్చు చేశాడని ఆరోపించారు. రెండేళ్లలో మళ్ళీ వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే.. సచివాలయం పైన ఎగిరేది గులాబీ జెండానేన్నారు.గెలిచిన సభ్యులందరికీ శిరస్సు వంచి అభినందనలు, ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇది మామూలు విజయం కాదు.. ఎప్పుడైనా ఏ రాష్ట్రంలోనైనా రూలింగ్ పార్టీ సర్పంచ్ లు 80 నుండి 90 శాతం గెలుస్తారని కాంగ్రెస్ అధికారంలో ఉంటే బీఆర్ఎస్ పార్టీ 40 శాతం సర్పంచ్లను గెలిచిందన్నారు. అంటే ఇది దేనికి సంకేతమని ప్రశ్నించారు. ఒకవైపు సీఎం రేవంత్ రెడ్డి కాలికి బలపం కట్టుకొని తిరిగిండు. ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తూ జిల్లా జిల్లాలు తిరిగిండు. అయినా కూడా జనం బండకేసి కొట్టారన్నారు. రెండు బతుకమ్మ చీరలకు ఇచ్చింది ఒకటే. ఇచ్చింది కూడా సగం మందికెనన్నారు.ఆ చీరలు కట్టుకొని వచ్చి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అడిగిందన్నారు.



సర్పంచ్ ఎన్నికల్లో గుద్దుడు గుద్దుతే 4000 సర్పంచ్లను బీఆర్ఎస్ గెలిచిందన్నారు. సింబల్ లేని సర్పంచ్ ఎన్నికల్లో రేవంత్ రెడ్డికి ప్రజలు గువ్వ గుయ్యిమనిపిచ్చింఁడ్రన్నారు. రేపు జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి కి మైండ్ బ్లాక్ అయితదని జోస్యం చెప్పారు.బీఆర్ఎస్ సర్పంచ్ విజయం చూసి ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పెట్టే ధైర్యం రేవంత్ రెడ్డి చేయడన్నారు. 90 శాతం గెలవాల్సిన అధికార పార్టీ 50 శాతనికే పరిమితమైందన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ అని మోసం చేసిండు. రైతుబంధు అని మోసం. రైతులకు యూరియా ఇయ్యకుండా తిప్పలు. రుణమాఫీ సగం మందికి కూడా కాలేదన్నారు. సన్న వడ్లకు బోనస్ ఎగ్గొట్టినవ్. దళిత బంధు బంద్ అయింది. కేసీఆర్ కిట్టు బంద్ అయిందన్నారు.చెరువుల్లో చాపలు వేస్తలేరు. గొర్రెల పంపిణీ పథకం బంద్ అయిందన్నారు.ఆడోళ్ళకి ఫ్రీ బస్ అని మొగవాళ్ళకి డబల్ టికెట్ కొడుతున్నారని ఆరోపించారు. కేసీఆర్ ఉన్నప్పుడు వడ్లమ్మడానికి ఎప్పుడైనా తిప్పలు అయిందా. యూరియా కావాలంటే తిప్పలు అయినాయా అని అన్నారు.పోలీసులు ఇబ్బందులకు గురి చేసినా ప్రజలు బీఆర్ఎస్ వైపు ఉన్నారన్నారు. మళ్లీ కేసీఆర్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. సర్పంచ్ ఎదుగుతే ఎదగాలంటారు. గెలుపు అనేది మన బాధ్యతను పెంచుతుందన్నారు.ఊర్లో ఉండి కష్టపడి పని చేసుకోవాలి.ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయాలి. బాధ్యతను నిలబెట్టుకోవాలన్నారు. ఆర్థిక సంఘం డబ్బులు నేరుగా 80 శాతం గ్రామ పంచాయతీలకు వస్తాయని ఇందులో ప్రభుత్వ పార్టీ ప్రమేయం ఉండదన్నారు. సర్పంచుల అధికారాలపై శిక్షణా కార్యక్రమం పెట్టుకుందామని,ఓడిపోయిన వాళ్లు బాధపడకుండా ధైర్యంగా ఉండాలన్నారు. మళ్లీ భవిష్యత్తు ఉంటుందన్నారు.ఓడిన వాళ్ళు నిరాశ చెందొద్దు. భవిష్యత్తు ఉంటుంది. గెలిచిన వాళ్ళు బాధ్యతతో పని చేయాలి మళ్లీ గెలవాలన్నారు.హైదరాబాద్ సెక్రటేరియట్ పైన ఎగిరేది గులాబీ జెండా. మెదక్ నియోజకవర్గంలో ఎగిరేది కూడా గులాబీ జెండానేనని దీమా వ్యక్తం చేశారు. మెదక్ నియోజకవర్గానికి నేను కేసీఆర్ సార్ అండగా ఉంటామన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చినంక సర్పంచ్ కి ఇంకా మూడు సంవత్సరాల పదవీకాలం ఉంటుంది. మీరేం బాధపడకండన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చినంక కూడా మీరే సంవత్సరం సర్పంచ్. మీ గౌరవం కాపాడుకుంటామన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే ఒకరు పోలింగ్ బూత్ దగ్గర కూర్చొని వంగి వంగి దండాలు పెట్టి ఓట్లు అడిగారని విమర్శించారు. పగలు రాత్రి రైతులు లైన్లో నిల్చొని యూరియా కోసం తిప్పలు పడ్డప్పుడు కాంగ్రెస్ ఎమ్మెల్యే లు ఎందుకు కుర్చీ వేసుకుని కూర్చోలేదన్నారు. గురుకులాల్లో పురుగులన్నం మాకొద్దని రోడ్లపై ధర్నా చేసినప్పుడు ఎందుకు కుర్చీ వేసుకొని కూర్చోలేదన్నారు. కొనుగోలు కేంద్రాల్లో వడ్లు కొననప్పుడు కుర్చీ వేసుకొని కూసోలేదన్నారు.అవ్వ తాతలకు రూ 4 వేల పెన్షన్ ఎందుకు ఇస్తలేరని ఎమ్మెల్యేలు రేవంత్ రెడ్డి ముంగట కుర్చీ చేసుకొని కూర్చోలేదని విమర్శించారు. అక్క చెల్లెలకు మహాలక్ష్మి కింద 60000 బాకీ పడ్డాడు రేవంత్ రెడ్డి. రేవంత్ రెడ్డి ఇంటి ముందు కుర్చీ వేసుకుని కూర్చొని వసూలు చేయాల్సింది పోయి కుర్చీలు వేసుకొని కూర్చుని ఓట్లు అడుగుతారా? ప్రజలు తెలివైనోళ్లు. మిమ్మల్ని బండకేసి కొట్టారు.. బీఆర్ఎస్ ని గెలిపించారన్నారు. రేవంత్ రెడ్డి.. ఫుట్ బాల్ షోకుల కోసం ఐదు కోట్లతో గ్రౌండ్ కట్టించుకోవడం కాదు.. మెస్సీతో ఫుట్ బాల్ ఆడడానికి రూ 100 కోట్లు ఖర్చు చేసినవ్. అందాల పోటీ కోసం 100 కోట్లు ఖర్చు చేసినవ్.నువ్వు నీ మనుమడు క్రికెట్ ఆడడానికి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తారా? అని ఫైర్ అయ్యారు. ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల పక్షాన నిలబడుదాం. ఆరు గ్యారంటీల కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెద్దామన్నారు.ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసుకుందామన్నారు. మెదక్ ప్రజలు ఏమి కోల్పోయారు? రాష్ట్ర ప్రజలు ఏం కోల్పోయారో గ్రహించారని రాష్ట్రంలో కేసీఆర్ కావాలని ఎలాగైతే చూస్తున్నారో మెదక్ లో కూడా బీఆర్ఎస్ జెండా ఎగరాలని మరోసారి ప్రజలు చూస్తున్నారన్నారు. మన సర్పంచ్లను వార్డు మెంబర్లను ఎవరైనా ఇబ్బంది పెట్టితే నాకు ఒక మెసేజ్ పెట్టండి. నేను డైరెక్ట్ గా మీకు అండగా ఉంటానని దీమా వ్యక్తం చేశారు.మీ జోలికొస్తే బీఆర్ఎస్ పార్టీ ఊరుకోదు.. మిమ్మల్ని తిప్పలు పెడితే రాసి పెట్టుకోండి. రెండేళ్ల తర్వాత వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే వడ్డీతో సహా చెల్లిద్దామన్నారు. పదేండ్లు రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేశాం. ఈసారి మన ప్రభుత్వం వచ్చినంక అభివృద్ధి కోసం పని చేస్తాం. మన జోలికి వచ్చినోళ్ల పని పట్టడానికి కూడా పనిచేస్తామన్నారు. అధికారులు న్యాయంగా, ధర్మంగా పనిచేయాలి. ఏకపక్షంగా పనిచేస్తే బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక మీ పని పడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే లు పద్మా దేవేందర్ రెడ్డి, పట్లోళ్ల శశిధర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి రాష్ట్ర నాయకులు కంటా రెడ్డి తిరుపతి రెడ్డి, దేవేందర్ రెడ్డి, మల్లికార్జున్ గౌడ్,తాడేపు సోములు, హన్మంత్ రెడ్డి, కృష్ణ రెడ్డి, అంజగౌడ్,మామిళ్ళ ఆంజనేయులు, లింగారెడ్డి, బట్టి ఉదయ్ తదితరులు ఉన్నారు.



# కాంగ్రెస్ వచ్చింది కష్టాలు తెచ్చింది



- తెలంగాణలో తుగ్లక్ పాలన సాగుతోంది
- రైతులకు యాప్ లు, మ్యాప్ లు కాదు.. నీళ్ళు, ఎరువులు కావాలి
- కాంగ్రెస్, బీజేపీ లు రెండూ రైతు వ్యతిరేక ప్రభుత్వాలే
- రేవంత్ సర్కార్ పై మాజీ మంత్రి హరీష్ రావు ఫైర్

**మెదక్ ప్రతినిధి, డిసెంబర్18 (సిరి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో తుగ్లక్ పాలన సాగుతోందని, అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో రైతులకు చేసింది ఏమిలేదని, ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని మాజీ మంత్రి ,సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు విమర్శించారు. బుధవారం బిఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యేలు పద్మ దేవేందర్ రెడ్డి , పట్లోళ్ల శశిధర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి లతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రైతులకు కష్టాలు తెచ్చిపెట్టిందన్నారు. రైతులకు యాప్ లు, మ్యాప్ లు కాదు.. నీళ్ళు, ఎరువులు,విత్తనాలు కావాలన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్,కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ లు రెండూ రైతు వ్యతిరేక ప్రభుత్వాలేనని విమర్శించారు. ఘణపురం ఆనకట్టకు సాగునీటి విడుదలపై ప్రభుత్వం వెంటనే స్పష్టత ఇవ్వాల డిమాండ్ చేశారు.యాసంగి సాగుపై మెదక్ జిల్లా రైతాంగం తీవ్ర అయోమయంలో ఉందనీ వేసవిలో చేయాల్సిన సింగూరు మరమ్మతులు ఇప్పుడు చేయడం ప్రభుత్వ అసమర్థత కు నిదర్శనమని ఆరోపించారు. కేసీఆర్ పాలనలో బోరు బండి మాయమైతే, రేవంత్ పాలనలో మళ్లీ బోర్లు వచ్చాయన్నారు. సింగూరు ప్రాజెక్టు నీటిపై మెదక్, నిజామాబాద్ రైతుల హక్కును కాపాడాలన్నారు. సాగునీరు ఇవ్వకపోతే క్రాఫ్ హాలిడే ప్రకటించి ఎకరాకు నష్టపరిహారం చెల్లించాలనీ ఆయన డిమాండ్ చేశారు.గత యాసంగి, ఈ వానాకాలం బకాయి రూ 1800 కోట్ల వెంటనే బోనస్ విడుదల చేయాలన్నారు. వ్యవసాయానికి యాప్‌లు, మ్యాప్‌లు కాదు.. నీళ్లు, కరెంటు, ఎరువులు కావాలన్నారు. కొత్త చట్టాల పేరుతో కౌలు రైతులు, యజమానుల మధ్య పంచాయతీలు పెడుతున్నారనీ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాల వల్ల మెదక్ జిల్లా రైతాంగం నేడు అగమ్యగోచర స్థితిలో ఉంది. యాసంగి పంట సాగు చేయాలా వద్దా అన్న సందిగ్ధంలో రైతులు కొట్టుమిట్టాడు తున్నార న్నారు. ముఖ్యంగా సింగూరు ప్రాజెక్టు నుండి గణపురం ఆనకట్టకు సాగునీరు విడుదల చేస్తారా లేదా అన్న అంశంపై ప్రభుత్వం ఇప్పటి వరకు స్పష్టత ఇవ్వకపోవడం దారుణమన్నారు.పాపన్నపేట, హవేలీఘన్పూర్, కొల్చారం, మెదక్ రూరల్ మండలాల్లోని వేలాది ఎకరాలు గణపురం కట్టపైనే ఆధారపడి వ్యవసాయం సాగు చేస్తారనీ, సింగూరు ప్రాజెక్టు మరమ్మతుల పేరుతో ప్రభుత్వం నీటిని ఖాళీ చేసింది. నిజానికి ఈ పనులు వేసవి కాలంలోనే పూర్తి చేసి ఉంటే ఇప్పుడు యాసంగికి ఇబ్బంది ఉండేది కాదన్నారు.ప్రస్తుతం ప్రాజెక్టులో 17 టీఎంసీల నీరు ఉంది, పంటను కాపాడుతూనే మరమ్మతులు చేసే అవకాశం ఉన్నా ప్రభుత్వానికి ఆ చిత్తశుద్ధి లేదనీ విమర్శించారు. నాట్లు వేసే సమయం ఆసన్నమైనా అధికారులు, పాలకులు స్పందించకపోవడంతో రైతులు గత్యంతరం లేక మళ్ళీ బోర్లు వేస్తూ అప్పుల పాలవుతున్నారన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో బోరు బండి మాయమైతే, రేవంత్ రెడ్డి పాలన వచ్చిందంటే మళ్ళీ పాత రోజులు వచ్చాయనీ ఆరోపించారు.సింగూరు నీటిపై మెదక్, నిజామాబాద్ రైతుల హక్కును కాపాడాలి. తక్షణమే నీటి విడుదలపై స్పష్టమైన ప్రకటన చేయాలి, లేని పక్షంలో క్రాఫ్ హాలిడే ప్రకటించి ఎకరాకు తగిన నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలనీ డిమాండ్ చేశారు.గత పది సంవత్సరాల్లో రైతులకు రెండు పంటలకు సాగునీళ్లు ఇచ్చింది బిఆర్ఎస్ ప్రభుత్వమన్నారు.అవసరమైతే కాళేశ్వరం నీళ్లను మళ్లించి పంటలను కాపాడాం. కానీ ఈ ప్రభుత్వం రైతులను అయోమయానికి గురిచేస్తూ మొద్దు నిద్ర పోతోందనీ ఎద్దేవ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ, రైతుబంధు, బోనస్ విషయంలో రైతులను దారుణంగా మోసం చేసిందన్నారు.ఏడుపాయల దుర్గమ్మ తల్లి సాక్షిగా ప్రమాణం చేసి రుణమాఫీ చేస్తానన్న ముఖ్యమంత్రి, నేటికీ కేవలం 40 శాతం మందికి మాత్రమే పూర్తి చేశారన్నారు. గత యాసంగి ఈ వానాకాలం కలిపి రైతులకు రావాల్సిన సుమారు రూ 1800 కోట్ల రూపాయల బోనస్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.యాసంగి సీజన్ ప్రారంభమైనా పెట్టుబడి సాయం ఊసే లేదు. సాగు చేసిన వారికే ఇస్తామంటూ సాకులు వెతుకు తూ పత్తి, చెరుకు, పసుపు సాగు చేసే రైతులకు ఎగనామం పెట్టాలని చూస్తున్నారనీ ఆరోపించారు. ఎటువంటి కోతలు లేకుండా రైతుబంధు నిధులను తక్షణమే విడుదల చేయాలి. పోయిన వానాకాలంలో యూరియా, జనుము, జీలుగు విత్తనాలు దొరక్క రైతులు అష్టకష్టాలు పడ్డారన్నారు.వ్యవసాయానికి నీళ్లు, కరెంటు, ఎరువులు ఇవ్వడం చేతగాక ఈ ప్రభుత్వం యాప్‌లు, మ్యాప్‌ల పేరుతో దొంగ నాటకాలు ఆడుతోందనీ విమర్శించారు. అక్షరాస్యత లేని రైతులు, స్మార్ట్‌ఫోన్లు లేని మహిళా రైతులు అధికారుల చుట్టూ తిరగాలా? నెట్ వర్క్ లేని గ్రామాల్లో రైతులు ఈ యాప్‌లు ఎలా వాడతారు? ఇది కేవలం ఎరువుల సరఫరాను తగ్గించి రైతులను వేధించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఆడుతున్న నాటకం. పత్తి రైతులకు కపాస్ యాప్ తెచ్చి బీజేపీ ముంచితే, ఎరువుల కోసం యాప్ తెచ్చి కాంగ్రెస్ ముంచుతోందన్నారు. కౌలు రైతుల భవిష్యత్తును కూడా ఈ ప్రభుత్వం ప్రశ్నార్థకం చేసింది. తక్షణమే ఈ యాప్ నాటకాలు బంద్ చేసి, గతంలో మాదిరిగా ఫెర్టిలైజర్ షాపుల ద్వారా యూరియా అందించాలని డిమాండ్ చేశారు.కేసీఆర్ హయాంలో యూరియా, కరెంటు, రైతుబంధు, పంట కొనుగోలుకు ఎన్నడూ ఇబ్బంది లేదన్నారు.ఇప్పుడు అన్ని ఇబ్బందులే, ఎక్కడా 14 గంటల కరెంటు కూడా రావడం లేదు. రైతులకు, కౌలు రైతులకు మధ్య పంచాయతీలు పెడుతూ అడుగడుగునా రైతులను కష్టాల పాలు చేస్తున్నారన్నారు .పంట కొనుగోలు విషయంలోనూ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. తక్షణమే రుణమాఫీ పూర్తి చేయాలి, బోనస్ బకాయిలు చెల్లించాలి, రైతుబంధు విడుదల చేయాలి మరియు గణపురం ఆనకట్ట నీటిపై స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ సీనియర్ నేతలు దేవేందర్ రెడ్డి, కాంటారెడ్డి తిరుపతి రెడ్డి, మల్లికార్జున్ గౌడ్, అంజగౌడ్, మామిళ్ళ ఆంజనేయులు, హనుమంత్ రెడ్డి తదితరులున్నారు.

# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం



**తూప్రాన్ డిసెంబర్ 18 సిరి న్యూస్) :** తూప్రాన్ మండలంలో సర్పంచ్ పోరం అధ్యక్షునిగా గురువారం రోజు గొల్లపల్లి సంతోష్‌రెడ్డిని నియమించిన గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత అభివృద్ధి అనేది వాళ్ళ ఆస్తులున్న ప్రాంతాల్లోనే వాళ్ళ అనుకున్న ప్రాంతాల్లోనే అభివృద్ధిని చేసుకున్నారని ప్రజలకు ఉపయోగపడే పనులు ఒక్కటి కూడా చేయలేదని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చేస్తున్నటువంటి పథకాలు కొత్త రేషన్ కార్డులు కొత్త పింఛన్లు గ్యాస్ సబ్సిడీ గృహజ్యోతి ఉచిత బస్సు ప్రయాణం ఇందిరమ్మ ఇళ్లు సన్న బియ్యం తెలంగాణ ప్రజలకు అన్ని అందిస్తున్నామని ఇంకా ఎన్నో అందుబాటులోకి వచ్చే పథకాలు ఉన్నాయని ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు మునుముందు ఇంకా ఎన్నో చేస్తామని ప్రజలకు అందుబాటులో అనునిత్యం ఉంటామని ఆయన మాట్లాడారు తూప్రాన్ మండలానికి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ పోరం అధ్యక్షుడు గొల్లపల్లి సంతోష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నుండి గాని కేంద్ర ప్రభుత్వం నుండి గాని వచ్చే నిధులను పైనున్న నాయకులతో మాట్లాడి వచ్చే విధంగా కాంగ్రెస్ పార్టీకి కట్టుబడి ఉంటూ అభివృద్ధి పరంగా మండలంలోని అన్ని గ్రామాలు సర్పంచులకు అందుబాటులో ఉంటానని మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి నాపైన నమ్మకంతో మరింత బాధ్యతను అప్పగించారని తూప్రాన్ మండల్ సర్పంచ్ పోరంల అధ్యక్షుడు ఇస్లాంపూర్ గ్రామ సర్పంచ్ గొల్లపల్లి సంతోష్‌రెడ్డి ఉపాధ్యక్షురాలు చుక్క హిమ బిందు జనరల్ సెక్రెటరీగా గణ పూర్ సర్పంచ్ వెంకటేష్‌ను నియమించినట్లు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి తెలిపారు సమావేశంలో పాల్గొన్న నాయకులు ఎనిమిది మంది మెజారిటీ సర్పంచులు నాచారం గుట్ట దేవస్థాన టెంపుల్ చైర్మన్ రవీందర్ గుప్తా నారాయణ గుప్త భాస్కర్ రెడ్డి తిరుపతిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి తూప్రాన్ టౌన్ ప్రెసిడెంట్ నాగరాజుగౌడ్ కృష్ణ మల్లేష్ ఉమర్ అనిల్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..



# యూరియా బుకింగ్ యాప్‌పై అవగాహన



**పెద్ద శంకరంపేట: డిసెంబర్ 18 సిరి న్యూస్) :** రైతులకు యూరియా అందుబాటును సులభతరం చేసి పారదర్శకత తీసుకురావడమే లక్ష్యంగా రాష్ట్ర వ్యవసాయ కమిషనరేట్ ఆధ్వర్యంలో యూరియా బుకింగ్ మొబైల్ యాప్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శంకరంపేట రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగిన ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, విస్తరణ అధికారులు, ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రైతులు మొబైల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని, ఓటీపీ ద్వారా పట్టా పాస్‌బుక్ ధృవీకరణ చేసుకుని భూమి విస్తీర్ణం, పంటల ఆ ధార ంగా యూరియాను బుక్ చేసుకోవచ్చని అధికారులు తెలిపారు.

జిల్లాలోని అన్ని రిటైలర్ల వద్ద ఉన్న యూరియా స్టాక్‌ను రియల్ టైమ్‌లో చూడడంతో పాటు, ఏ అధీకృత డీలర్ లేదా పాస్ నుంచైనా యూరియాను కొనుగోలు చేసే అవకాశం ఉంటుందన్నారు.సాగు విస్తీర్ణం మేరకు 1 నుంచి 4 స్పెల్లులుగా యూరియా కేటాయింపు ఉంటుందని, ప్రతి స్పెల్‌కు 15 రోజుల గ్యాప్ ఉంటుందని వివరించారు. బుకింగ్ 48 గంటల వరకు మాత్రమే చెల్లుబాటు అవుతుందని, గడువు లోపు కొనుగోలు చేయకపోతే బుకింగ్ రద్దవుతుందని స్పష్టం చేశారు. రైతులు ఈ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు.



## వెల్దుర్తి పట్టణ ప్రజలకు ఎల్లప్పుడూ

# అందుబాటులో ఉంటా

- వెల్దుర్తి గ్రామ సర్పంచ్ దండెం ఆదర్శ్



**వెల్దుర్తి,డిసెంబర్ 18(,సిరి న్యూస్):** ఇటీవల నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ బలపరిచిన అభ్యర్థి వెల్దుర్తి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి భారీ మెజార్టీతో గెలిచిన దండెం ఆదర్శ్ మాట్లాడుతూ, తనపై గ్రామ ప్రజలు చూపిన అపారమైన,ఆదరణకు, ప్రేమకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఎన్నికల్లో తాను అత్యధిక ఓట్లు సాధించి, గెలుపుకు గ్రామ ప్రజల నిర్ణయాన్ని గౌరవిస్తూ, ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి, రాజకీయాలకు అతీతంగా వెల్దుర్తి గ్రామ అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తానని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను మెదక్ ఎంపీ రఘునందన్ రావు సహకారంతో అమలు చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రస్తుత పాలక వర్గంతో కలిసి గ్రామ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తూ, వారు ఇచ్చిన హామీలు, మేనిఫెస్టో అమలు అయ్యేలా బాధ్యతాయుతంగా పనిచేస్తానని అన్నారు. మద్దతిచ్చిన గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి ముందుండి పనిచేస్తానని తెలిపారు. గ్రామ సమగ్ర అభివృద్ధే తన లక్ష్యమని, ప్రజల ప్రేమ, ఆశీర్వాదం తనకు ఎల్లప్పుడూ మార్గదర్శకమని ఈ సందర్భంగా దండెం ఆదర్శ్ పేర్కొన్నారు.



చేగుంట మండలం కొండాపూర్ గ్రామానికి నూతనంగా ఎన్నికైన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ రంగయ్య గారి రాజిరెడ్డి ని చేగుంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు తన సగృహంలో కలిసి శాల్వతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో యూవ నాయకులు ఆనంద్ గౌడ్, వంజరి శ్రీను, గోపాల్, పాల్గొన్నారు. **చేగుంట, (సిరి న్యూస్):**

## ఒంటరి జీవితాన్ని గడపలేక ఉరి

# వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**అల్లాదుర్గం... సిరిన్యూస్ డిసెంబర్ 18) :** సంసారం దాంపత్యంలో భార్య, భర్తలు తరుచు గొడవలు పడి భర్త భార్యకు దూరంగా జీవిస్తూ,ఒంటరి జీవితాన్ని గడుపుతూ,మద్యానికి బానిసై మనస్తాపం చెంది వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్సై శంకర్ తెలిపిన వివరాల ప్రకారం... అల్లాదుర్గం మండలం ముస్లాపూర్ గ్రామానికి చెందిన ఉప్పరి శేఖర్ (29) గత నాలుగు సంవత్సరాల క్రితం కామారెడ్డి జిల్లాకు చెందిన కావేరి తో ఇల్లరికపు వివాహం చేసుకున్నాడు. వారి సంసారం 3 నెలలు సజావుగా సాగింది.ఆ తర్వాత మనస్పర్థాలతో ఇద్దరు విడిపోయారు. అప్పటినుండి భర్త శేఖర్ సెంట్రింగ్ పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. భార్య కు దూరంగా ఉంటూ ఒంటరి జీవితాన్ని గడపలేక ,మద్యానికి బానిసై మండల పరిధిలోని ముస్లాపూర్ గ్రామ శివారులోని పావురాల గుట్ట వద్ద ఓ చెట్టుకు తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఆయన పేర్కొన్నారు. దాదాపు 10 రోజుల క్రితం ఆత్మహత్యకు పాల్పడి ఉండొచ్చని ,అతడి శవం కుళ్ళిన స్థితిలో లభ్యమైందని ఆయన పేర్కొన్నారు. మృతుడి సోదరుడు ఉప్పరి సాయిలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు అల్లాదుర్గం ఎస్ఐ శంకర్ తెలిపారు.

# సర్పంచ్, వార్డు మెంబర్స్ కు సన్మానం



**చేగుంట డిసెంబర్ 18 (సిరి న్యూస్)** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యానికి గ్రామ స్వయం పరి పాలనకు పెద్దపీట వేస్తున్నదనీ చేగుంట ప్రముఖ సంఘ సేవకులు, జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు అయిత పరంజ్యోతి అన్నారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్, వార్డ్ మెంబర్ లను గురువారం తన గృహం ఆవరణలో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రజల విశ్వాసంతో గెలుపొందిన పట్టణ సర్పంచ్ సంద్రుగుస్రవంతి, సతీష్, వార్డ్ మెంబెర్ మొహమ్మద్ ఆస్మా పర్వీన్ రహీముద్దీన్ ,లను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం తాను మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యానికి, గ్రామ స్వయంపరి పాలనకు ఎప్పుడూ పెద్దపీట వేస్తుందని, ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి , దుబ్బాక ఇంచార్జ్ సి హెచ్ శ్రీనివాస్ రెడ్డి,ఆధ్వర్యంలో లో తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీల బలోపేతానికి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నాయని పేర్కొన్నారు. గ్రామపంచాయతీలే, రాష్ట్ర అభివృద్ధికి పునాది అని, ప్రజలు ఇచ్చిన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తూ ప్రతి గ్రామాన్ని, అభివృద్ధి పథంలో నడిపించాలని సర్పంచ్‌లకు సూచించారు. తాగునీరు, పారిశుధ్యం, రోడ్లు, విద్యుత్, విద్య, ఆరోగ్యం వంటి మౌలిక వసతులపై



- **ప్రముఖ సంఘ సేవకులు అయిత పరంజ్యోతి**

ప్రత్యేక దృష్టి సారించి గ్రామాల్లో సర్వతోముఖాభివృద్ధి సాధించాల్సిన బాధ్యత సర్పంచలద◌ేనని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలతో గ్రామీణ ప్రజల జీవన ప్రమాణం మెరుగుపడుతుందని తెలిపారు. పార్టీ, ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తేనే గ్రామాల అభివృద్ధి వేగవంతం అవుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో , కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్పంచ్ ను సన్మానం చేసిన పాస్టర్ రాజశేఖర్



**చేగుంట డిసెంబర్ 18,సిరి న్యూస్) :**చేగుంట పట్టణ సర్పంచ్ సంద్రుగు స్రవంతి,సతీష్ లను పొలంపల్లి పాస్టర్ రాజశేఖర్ వారి స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి వారిని శాలువాతో సన్మానం చేశారు, ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ కొండి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొహమ్మద్ ముజామిల్,కాంగ్రెస్ యూవ నాయకులు సంద్రుగు శ్రీకాంత్, బాను,తదితరులు పాల్గొన్నారు..

## ట్రాక్టర్ ప్రమాదంలో యువకుడు మృతి



**చేగుంట డిసెంబర్ 18,సిరి న్యూస్) :** చేగుంట మండలం కరీంనగర్ గ్రామానికి చెందిన మొహమ్మద్ అక్బర్(20)తేదీ 29 11 2025 నాడు తన వ్యవసాయ పొలములో ట్రాక్టర్ తో దున్నుతుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కింద పడగా తలకు బలమైన రక్త గాయాలు కాగా,విషయం తెలుసుకున్నా కుటుంబ సభ్యులు మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ లోని కిమ్స్ ఆసుపత్రి కి తరలించారు,చికిత్స పొందుతూ నేడు చనిపోయినాడు, ఇట్టి విషయములో మృతుని చిన్ననాన మహమ్మద్ త య్యర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు చేగుంట ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి తెలిపారు.



మండల కేంద్రమైన చిలిపిచేడ్ నూతన భారీ మెజార్టీ 531 ఓట్ల తో గెలుపొందిన సర్పంచ్ జూల అనిల్ కుమార్ నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి గారి నివాసానికి వెళ్లి నేడు వెళ్లడం జరిగింది.ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, గారు నూతన సర్పంచ్ గారికి శాలువా కప్పి స్వాగతం పలికారు. సర్పంచ్ తో పాటు ఉన్న వార్డు పదికి పది మెంబర్స బీఆర్ఎస్ వచ్చాయి. మరియు ఉప సర్పంచ్ కొర్పోల్ శ్రీరాములు కాలువ కత్తి శుభాకాంక్షలు తెలిపారు. నెలరోజుల నుండి కష్టపడి బీఆర్ఎస్ సర్పంచ్ జూల అనిల్ కుమార్ గారిని వార్డు మెంబర్సు గెలిపించుకొని వచ్చిన చిలిపిచేడ్ బీఆర్ఎస్ లీడర్లు మాజీ సర్పంచ్ నారాయణ గారి దుర్గారెడ్డి, కర్రోళ్ల హనుమంతు, ఉడుతల గంగాధర్, కొన్యాల వేణు, గౌండ్ల రామా గౌడ్, దబ్బెడి మల్లేశం, గౌండ్ల అనంతరామ గౌడ్, రెడ్డిపల్లి దశరథ కర్రోళ్ల లక్ష్మణ్, వడ్ల మహేష్ మరియు వార్డు మెంబర్స్ బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**చిలిపిచేడ్ డిసెంబర్ 18(సిరి న్యూస్) :**





- **మండల వ్యవసాయ అధికారి నాగం కృష్ణ**

# ఆయిల్ పామ్ సాగుతో అధిక లాభాలు

**పెద్ద శంకరంపేట డిసెంబర్ 18 సిరి న్యూస్) :** పెద్ద శంకరంపేటమండలం జూకల్ గ్రామంలో రైతు కంటిగారి శైలజ పొలంలో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారి నాగం కృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి సాగుతో పోలిస్తే ఆయిల్ పామ్ ద్వారా రైతులకు అధిక ఆదాయం లభిస్తుందని తెలిపారు.ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం మొక్కలు, డ్రిప్ పరికరాలపై 90 శాతం వరకు రాయితీలు అందిస్తోందని చెప్పారు. ఉద్యాన శాఖ ద్వారా మొక్కలపై రూ.11,001 రాయితీతో పాటు, నాలుగేళ్ల పాటు తోట నిర్వహణ, అంతర పంటల కోసం ఎకరాకు సంవత్సరానికి రూ.4,200 చొప్పున మొత్తం రూ.16,800 సాయం రైతుల ఖాతాలో జమ చేయబడుతుందని వివరించారు. ఒక్క రైతుకు గరిష్టంగా 12.50 ఎకరాల వరకు డ్రిప్ సబ్సిడీ అందిస్తారని తెలిపారు.నాలుగేళ్ల తర్వాత ఎకరాకు 10-12 టన్నుల దిగుబడి వచ్చి, ప్రస్తుతం టన్నుకు రూ.20,500 ధరతో సంవత్సరానికి సుమారు రూ.2.05 లక్షల ఆదాయం సాధ్యమవుతుందని, ఖర్చులు పోను ఎకరాకు సుమారు రూ.1.50 లక్షల నికర లాభం పొందవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో లీవ్ పామ్ కంపెనీ అసిస్టెంట్ మేనేజర్ జాన్సన్, ఫీల్డ్ ఆఫీసర్ అరుణ్‌తో పాటు రైతులు పాల్గొన్నారు..

హామీ ఇచ్చి మాట నిలబెట్టుకున్న

## వార్డు మెంబర్



**చిలిపిచేడ్ డిసెంబర్ 18 (సిరి న్యూస్) :**చిలిపిచేడ్ మండలంలో ఫైజాబాద్ గ్రామానికి చెందిన ఇందిరా సుధాకర్ గౌడ్, బీఆర్ఎస్ లో గెలిచాడు ప్రచారం లో 4వార్డు మెంబర్ గా గెలిపిస్తే ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నాడు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామ పెద్ద చెరువు కట్టను పునరుద్దిస్తానని ఓటర్లకు వాగ్దానం చేశారు. విజయం సాధించిన 24 గంటల్లోనే మాటకు కట్టుబడి గురువారం కట్ట పునరుద్ధరణ పనులను ప్రారంభించారు. ఇచ్చిన మాటను వెను వెంటనే నెరవేర్చడం పట్ల వార్డు ప్రజలు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.




# ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్ర

- స్కీమ్ ను మార్చడమంటే పేదల పొట్ట కొట్టడమే
- కేంద్రం తన నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలి
- మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు
- మెదక్ కలెక్టరేట్ ఎదుట కాంగ్రెస్ ధర్నా



**మెదక్ ప్రతినిధి:డిసెంబర్ 18(సిరి న్యూస్) :** పేదలకు ఉపాధి కల్పించాలనే మంచి ఉద్దేశ్యం తో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో యూపిఏ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొచ్చి పని కల్పిస్తే దానిని నిర్వీర్యం చేసేందుకు కేంద్రంలోని మోడీ సర్కార్ కుట్ర చేస్తోందని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు మండిపడ్డారు.స్కీమ్ ను మార్చడమంటే పేదల పొట్టకొట్టడమేనని విమర్శించారు.పిసిసి పిలుపు మేరకు బుధవారం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరునే కాకుండా, దాని ఆత్మ, అమలు విధానాన్ని మార్చేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని విమర్శించారు. గ్రామీణ పేదలకు ఉపాధి భరోసా కల్పించాలనే మహాత్మా గాంధీ ఆలోచనలకు విరుద్ధంగా కేంద్రం నిరయాలు తీసుకుంటున్నదని, ఈ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తున్నదని అన్నారు. పేదలు, రాష్ట్రాలను శిక్షించేలా కేంద్రం విధానం ఉన్నదని అన్నారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును 'వికసిత్ భారత్-గ్యారంటీ ఫర్ రోజ్గర్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ్)' (వీబీజీరామ్ జీ)గా మార్చే బిల్లును ఎమ్మెల్యే రోహిత్ రావు తప్పుబట్టారు. గ్రామీణ పేదలకు జీవనోపాధి భద్రత కల్పించడం, వలసలను తగ్గించడం, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధిని సాధించడంలాంటి గొప్ప లక్ష్యాలతో నాటి యూపీఏ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ చారిత్రక పథకాన్ని నిర్వీర్యం చేయాలనే దురుద్దేశంతోనే కేంద్రం ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నదని మండిపడ్డారు.గతంలో వందశాతం నిధులు వెచ్చిస్తూ పథకాన్ని అమలు చేసిన కేంద్ర ప్రభుత్వం, ఇప్పుడు తన వాటాను 60 శాతానికి తగ్గించి, మిగిలిన 40శాతం భారాన్ని రాష్ట్రా లపైమోపడం అన్యాయమన్నారు. ఇది రాష్ట్రాల ఆర్థిక స్థితిపై తీవ్రప్రభావం చూపే నిర్ణయమని, కేంద్రం తన బాధ్యతల నుంచి తప్పించుకునే ప్రయత్నమేనని విమ ర్శించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పూర్తి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బలహీన వర్గాలకు చెందిన 30 కోట్ల మందికి పైగా పేదలకు ఉపాధి కల్పిస్తున్న చట్టాన్ని నీరుగార్చటం తగదని పేర్కొన్నారు. పనిదినాలను పెంచామని చెబుతూ కూలీల సంఖ్య పెద్ద ఎత్తున కుదించడం సరికాదని పేర్కొన్నారు. ఇప్పుడున్న చట్టంలో కేంద్రం 90 శాతం, రాష్ట్రం 10 శాతం నిధులు విడుదల చేస్తున్నాయని తెలిపారు. అయితే, ప్రస్తుత బిల్లులో కేంద్రం ఇచ్చే నిధుల్ని 60 శాతానికి కుదించడం, 40 శాతం నిధులను రాష్ట్రాలే భరించాలని పేర్కొనటం దారుణమని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ అతి జోక్యంతో ఇప్పటికే నిధుల లేమితో అల్లాడుతున్న చాలా రాష్ట్ర ప్రభుత్వాలు ఈ చట్టాన్ని అమలు చేయకుండా ఎత్తేసే ప్రమాదముందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ పనులు ఉన్న సమయంలో 60 రోజుల పాటు ఉపాధి హామీ పనులను ఆపటం వల్ల కూలీలు పనికోల్పోయే అవకాశం ఉంటుందని ఎత్తిచూపారు. చట్టానికి ఉన్న మహాత్మాగాంధీ పేరును తొలగించి ఇప్పుడు వికసిత. భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గరీ అండ్ అజీవిక మిషన్ గ్రామీణ్ (విబి జి రాంజీ)గా మార్చడాన్ని తప్పుబట్టారు. ఉపాధి హామీ పని దినాలను 200కి పెంచాలనీ, రోజు కూలిని రూ.307 నుంచి రూ.600 వరకు పెంచడంతో పాటు ఉపాధి హామీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. కేంద్రం తీసుకొచ్చిన బిల్లును తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో డిసిసి అధ్యక్షులు రెడ్డి పల్లి ఆంజనేయులు గౌడ్, సీనియర్ నాయకులు మంగ మోహన్ గౌడ్,సుప్రభాత్ రావు, శ్రీనివాస్ చౌదరి, సాన సత్యనారాయణ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పబ్బతి ప్రభాకర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హాఫిజ్ మొల్సాబ్, రమేష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ముత్యం గౌడ్,తొడుపునూరి శివరామ కృష్ణ, లక్ష్మీనారాయణ గౌడ్,లింగం,సరాఫ్ యాదగిరి,ప్రభాకర్, నాగరాజు హరిత, అశ్విని, గోదల జ్యోతి, తిరుపతి రెడ్డి,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పరుశరామ్ నియోజకవర్గ అధ్యక్షులు భరత్ గౌడ్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మందుగుల గంగాధర్, శంకర్,బెండేల రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# రోడ్డు పక్కన స్తంభాలు తొలగించేందుకు అధికారుల సర్వే




- సిరి కథనానికి స్పందించిన ఆర్ అండ్ బీ అధికారులు

**పటాన్ చెరు, డిసెంబర్ 18, (సిరి న్యూస్):** ఓ ఆర్ ఆర్ సర్వీస్ రోడ్ నుండి రామేశ్వరం బండ, వడక్ పల్లి వెళ్లే రోడ్డులో ఇరువైపుల దిమ్మెలు పాతిన సంగతి గురించి సిరి దిన పత్రిక లో ఈ నెల 17 వ తేదీన వచ్చిన వార్తకు ఆర్ అండ్ బి, అధికారులు స్పందించారు. గురువారం నాడు రెవెన్యూ సర్వే అధికారుల తో కలసి వచ్చి సర్వే చేశారు. ఆర్ అండ్ బి ఏ ఈ చంద్ర శేఖర్, రెవెన్యూ శాఖ సర్వేయర్ రవి లు రోడ్డు లో సర్వే చేశారు. ఒకసారి రోడ్డు వేసిన తర్వాత దానిపై ఎవ్వరికి ఎలాంటి హక్కులు ఉండవని వారు ఈ సందర్భంగా సిరి న్యూస్ విలేకరి కి చెప్పారు. విషయం తెలుసుకున్న భూమి యజమాని శ్రీకాంత్ యాదవ్ అక్కడికి వచ్చి తమకు ఇప్పటి వరకు ఎలాంటి నష్ట పరిహారం అందలేదని అడ్డు చెప్పడంతో.. అందరూ కలిసి మండల రెవెన్యూ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. అక్కడ చర్చలు జరిపిన తర్వాత రోడ్డు పక్కన స్తంభాలు తొలగించేందుకు ఒక సమిష్టి నిర్ణయం తీసుకొనున్నారు. తమకు రోడ్డు కు సంబంధించిన డాక్యుమెంట్లు చూపి రోడ్డు కు కావలసిన స్థలం తీసుకుంటే తమకు అభ్యంతరం లేదనీ భూమి యజమాని శ్రీకాంత్ యాదవ్ చెబుతున్నారు.



# ఈ సూచనలు పాటిస్తే ప్రయోజనం

■ ప్రభుత్వ ఆయుర్వేద చికిత్స డాక్టర్. శ్రీనివాస్...

**మనోహరాబాద్, డిసెంబర్ 18. సిరి న్యూస్) :** గౌట్ అనేది జాయింట్లను దెబ్బతీసే ఒక రకం ఆర్థరైటిస్ - ముఖ్యంగా కాలు పెద్దవేలికి దగ్గరగా మొదలయ్యేలా ఉంటుంది. ఇది శరీరంలో యూరిక్ యాసిడ్ అధికంగా పేరుకోవడం వల్ల కలిగే సమస్య.

**గౌట్ లక్షణాలు**

1. తీవ్రమైన నొప్పి:
ముఖ్యంగా పెద్దవేలు జాయింట్ వద్ద...
చిప్పల జాయింట్లు, మోకాళ్లు, మణికట్టు వంటి ఇతర జాయింట్లలోనూ నొప్పి రావచ్చు.

2. ఉబ్బిన, ఎర్రగా మారిన జాయింట్లు.
3. తాకినా నొప్పిగా ఉండడం.
4. తీవ్ర ఉష్ణతతో ఉండడం.
5. జ్వరంలా అనిపించడం.
6. పగలుకాల్ల నొప్పి ఎక్కువగా ఉండటం - ఎక్కువగా రాత్రిళ్ళు మొదలవుతుంది.

ఆయుర్వేద వైద్యము ప్రకారం చికిత్స :
గౌట్‌ను "వాత రక్తం" లేదా "వాత రక్త వికారం" అని పిలుస్తారు. ఇది వాత దోషం మరియు రక్త దోషం పెరిగినపుడు కలిగే వికారం.

ఫార్మసీలో దొరికే ఆయుర్వేద మందులు:

1. * కైసోరా గుగ్గులు - వాతం తగ్గించి రక్తాన్ని శుద్ధి చేస్తుంది
2. పునర్నవాది గుగ్గులు యూరిక్ యాసిడ్‌ను తగ్గిస్తుంది
3. * గుడుచి టాబ్లెట్ లేదా గుడికి సత్రం - శరీరానికి ఇమ్యూనిటీ ఇస్తుంది
4. * త్రిఫల ట్యాబ్లెట్ లేదా త్రిఫల చూర్ణం జీర్ణక్రియను మెరుగుపరచి టాక్సిన్లను బయటకి పంపుతుంది
5. * చంద్ర ప్రభావతి - మూత్రనాళ సమస్యలకు
6. దశమూలారెస్ట *- శరీరంలోని వాతం తగ్గించడానికి
7. * గోక్షుర టాబ్లెట్ పౌడర్ - మూత్ర విసర్జన మెరుగుపరచి యూరిక్ యాసిడ్ తగ్గించడంలో ఉపయోగపడుతుంది.

గృహవైద్య చికిత్సలు :

1. వెల్లుల్లి :
రోజుకి 2-3 వెల్లుల్లి రెబ్బలు మింగడం వాతం తగ్గించడంలో సహాయపడుతుంది.

2. అల్లం టీ :
అలాంటి జలుబు, వాతం లక్షణాలను తగ్గించడానికి రోజుకి ఒక్కసారి తీసుకోవచ్చు
→ చిన్న అల్లం ముక్కను ఉడకబెట్టి తేనెతో తీసుకోవాలి.

3. అరటికాయ పచ్చడి / కూరలు:
వాతం తగ్గించే ఆహారాల్లో అరటికాయ ఒకటి

4. *పొదిన పానీయం
ఇవి వాతం మరియు జీర్ణ సమస్యల్ని తగ్గిస్తాయి.
జీలకర్ర + ధనియాలు + ½ అజ్వాయిన్ ను 2 గ్లాసుల నీటిలో 10 నిమిషాలు ఉడకబెట్టి తాగాలి (రోజుకి 1-2 సార్లు).

5. పెరుగు మరియు మజ్జిగ:
శరీరాన్ని శీతలీకరించడానికి మజ్జిగ చాలా ఉపయోగకరమైనది.

6. కరివేపాకు టీ / నీరు:
ఇది మూత్ర విసర్జన ద్వారా యూరిక్ యాసిడ్ ని తగ్గించడంలో సహాయపడుతుంది.

నివారణకు ఆహార జాగ్రత్తలు:

1. *ప్యూరిన్ ఎక్కువగా ఉన్న ఆహారాల.
మటన్, కాకర, కాళ్ళ సూప్.
ఆకుకూరలలో కాలీఫ్లవర్ స్పినాచ్ ఎక్కువగా తీసుకోవద్దు.
మద్యం, బీర్లు, ఫిజీ డ్రింక్స్.
2. అధిక ప్రోటీన్ డైట్ (బలం లేకపోతే)
3. నీటిని ఎక్కువగా తాగాలి (రోజుకి కనీసం 3-4 లీటర్లు).

చిట్కాలు:
ఉదయం లేచిన వెంటనే లేత గోధుమ గంజి తాగడం మంచిది.
రోజుకు కనీసం ఐదు 5 నిమిషాలు నడవడం

మసాజ్:
మహా నారాయణ తైలం తో గోరువెచ్చని మసాజ్ చేయవచ్చు. మీరు మీ దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలను సంప్రదించి మందులను వాడుకోవాలి మీ డాక్టర్ శ్రీనివాస్ ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి వివరించారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రచార గీతాం ఆవిష్కరణ

**అల్లాదుర్గం.. సిరి న్యూస్ (డిసెంబర్ 18) :** ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కే సత్యయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రచార గీతాన్ని స్వయంగా రచించి, స్వరకల్పనా సమాకూర్చిన. గీతా ఆవిష్కరణ జిల్లా పరిషత్ పాఠశాల ముస్లాపూర్ ప్రాంగణం లో గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ అధ్యక్షతన నిర్వహించారు... ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, ప్రభుత్వ కళాశాల లో కొనసాగుతున్న ప్రత్యేక కార్యక్రమల గురించి వివిధ పాఠశాల లకు ప్రచారం కొరకు వెళ్ళినప్పుడు మాట రూపం లో చెప్పటం కంటే అదే పాట రూపం లో వినిపిస్తే బాగుంటుంది అనే ఆలోచన తో నేను ఈ గీతాన్ని రాయటం జరిగింది అని తెలిపారు. పదవ తరగతి పాస్ అయ్యేక ప్రతి విద్యార్థి మా కళాశాల లో చేరాలని ముస్లాపూర్ పాఠశాల విద్యార్థులను కోరారు. మీ ఆవరణలో మీ ప్రధాన ఉపాధ్యాయుల చేతుల మీద పాట ఆవిష్కరణ చేయడం సంతోషకరమన్నారు. ప్రధానోపాధ్యాయులు రమేష్ మాట్లాడుతూ ఇలాంటి సృజనత్మక ఆలోచనలు గల వ్యక్తులు అరుదుగా సమాజం లో ఉంటారని తెలిపారు. ప్రిన్సిపాల్ సత్యయ్య హిందీ అధ్యాపకులు అయినప్పటికి ని కళాశాల అభివృద్ధి కి ఉపయోగ పడే విదంగా తెలుగు లో పాట రాసి స్వరకల్పన సమాకుర్చటం అభినందనలు అని తెలిపారు. ఈ కార్యక్రమం లో కళాశాల అధ్యాపకులు సి నరసింహ రెడ్డి, ఉపాధ్యాయులు యాదయ్య, జనార్దన్ విద్యార్థులు పాల్గొన్నారు.




# అమ్మవారి కృపతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

● పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు , డిసెంబర్ 18, (సిరి న్యూస్) :** అమ్మవారి కరుణ కటాక్షాల తో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని రామేశ్వరం బండ గ్రామంలో గురువారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతర మహోత్సవానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, సీనియర్ నాయకులు అంతిరెడ్డి, బండి శంకర్, ఆలయ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 109 ఓట్ల మెజార్టీతో ఘన విజయం

■ సాధించిన బేగారీ ధనరాజ్
■ నా వార్డ్ ప్రజలే నాకు శ్రీరామరక్ష



**అందోల్ డిసెంబర్ 18 (సిరి న్యూస్) :** అందోల్ మండలం లో ఉన్న డాకూర్ గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి పైన బిఆర్ఎస్ పార్టీ చెందిన 8వ వార్డు అభ్యర్థి బేగరి ధనరాజ్ 109 ఓట్ల మెజార్టీతో విజయం సాధించాడు. ప్రచార కార్యక్రమంలో ఇంటింటికి చేసినప్పటికీ బేగరి ధనరాజ్ కి తమ వార్డు ప్రజలు అతని మీద నమ్మకంతో గెలిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు ప్రేమాభిమానాలు చూపించిన నా వార్డ్ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని కష్ట సుఖాలలో ఎప్పుడూ మీకు సేవ చేస్తానని అన్నారు. నన్ను గెలిపించిన నా వార్డ్ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు అని బేగారీ ధనరాజ్ తెలియజేశాడు. బేగారీ ధనరాజ్ గెలుపుకు మాజీ ఉప సర్పంచ్ నయీమ్ గారి కృషి మరువలేనని ధనరాజ్ వ్యక్తం చేశారు.

# నూతన సర్పంచ్ కి సన్మానం





**అందోల్ డిసెంబర్ 18 (సిరి న్యూస్) :** అందోల్ మండలంలో ఉన్న పోసాన్ పేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ గంట గోపాల్ కి మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు శాలువాతో సన్మానించి ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేశాడు. ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న వంటి పథకాలను ప్రజలకు అందేటట్లు చూడాలని ప్రతి ఇంటికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు అందేలా చూడాలని అన్నారు. రాబోయే జెడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# గీతంలో అంతరిక్ష శాస్త్రం, రక్షణ సాంకేతికతపై జాతీయ సెమినార్ ప్రారంభం

- **ముఖ్యఅతిథిగా పాల్గొని, కీలకోప న్యాసం చేసిన డీఆర్ డీవో పూర్వ శాస్త్రవేత్త డాక్టర్ రామగురు**

**పటాన్ చెరు, డిసెంబర్ 18 (సిరి న్యూస్) :** భారత వైమానిక దళం సహకారంతో హైదరాబాదు లోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలో అంతరిక్ష శాస్త్రం, రక్షణ సాంకేతికత లో పురోగతి అనే అంశంపై రెండు రోజుల జాతీయ సెమినార్ గురువారం ప్రారంభమైంది. ఐఐటీ హైదరాబాదులోని డీఆర్ డీవో-ఇండస్ట్రీ-అకాడెమియా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (డీఐఏ సీవోఈ) డైరెక్టర్ డాక్టర్ జి. రామ గురు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై కీలకోపన్యాసం చేశారు. రక్షణ రంగ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్ డీవో)లో తన 35 ఏళ్ల అనుభవాన్ని ఆధారంగా చేసుకుని, నిర్మాణాత్మక నిధులు, సహకారం ద్వారా దేశవ్యాప్తంగా రక్షణ ఆధారిత పరిశోధన, ఆవిష్కరణలకు మద్దతు ఇవ్వడంలో విద్యా సంస్థల కీలక పాత్రను డాక్టర్ రామ గురు ప్రముఖంగా ప్రస్తావించారు. అంతరిక్ష శాస్త్రం, రక్షణ సాంకేతికతలలో పురోగతి జాతీయ భద్రత, వ్యూహాత్మక స్వావలంబనకు కీలకమైన స్తంభాలు అని డాక్టర్ రామగురు స్పష్టీకరించారు. స్వదేశీ ఉపగ్రహాలను ప్రయోగించడం నుంచి అధునాతన క్షిపణి, నిఘా వ్యవస్థలను అభివృద్ధి చేయడం వరకు భారతదేశం యొక్క ప్రయాణం తో సహా, సాంప్రదాయ భూమి, వాయు, నావికా కార్యకలాపాలతో పాటు సైబర్ భద్రత, అంతరిక్ష యుద్ధంతో సహా ఆధునిక యుద్ధ రంగాల గురించి ఆయన వివరించారు. అగ్ని క్షిపణి కార్యక్రమంలో సభ్యుడు డాక్టర్ రామగురు, భారతదేశం యొక్క నిరోధక సామర్థ్యాలు, కౌంటర్-డ్రోన్ వ్యవస్థలు, క్షిపణి రక్షణ చొరవలు, యూఏవీ అభివృద్ధి, స్వదేశీ రక్షణ కార్యకలాపాలతో సహా ఇటీవలి సాంకేతిక విజయాల గురించి మాట్లాడారు. డీఆర్ డీవో-అభివృద్ధి చేసిన సాంకేతికతల విజయాన్ని ఆయన ప్రముఖంగా ప్రస్తావిస్తూ, ఆత్మనిర్భర్ భారత్ కు అనుగుణంగా వాటిని అనుసంధానించారు. భారతదేశ రక్షణ, అంతరిక్ష పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడంలో స్కైరూట్ వంటి ప్రైవేటు స్పేస్ స్టార్టప్ ల పెరుగుతున్న సహకారాన్ని గుర్తించారు. సంకలిత తయారీ, అధునాతన పదార్థాలు, అల్ట్రా-హై-ఆల్టిట్యూడ్ ఆయుధాలు, హైపర్ సోనిక్ వ్యవస్థలు, తీవ్ర పరిస్థితులను తట్టుకోగల అధిక ఉష్ణోగ్రత పదార్థాల వంటి భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న రంగాలపై దృష్టి సారించే ఐఐటీ హైదరాబాదు యొక్క తొమ్మిది సాంకేతిక ప్రోత్సాహకాలను డాక్టర్ రామగురు వివరించారు. విద్యా సంస్థల పాత్రను నొక్కి చెబుతూ, యూఏవీలు, డ్రోన్లు, క్షిపణి వ్యవస్థలలో ఆవిష్కరణ విద్యా ప్రాంగణాలలో పెంపొందించే ఉత్సుకత, సృజనాత్మకతతో ప్రారంభమవుతుందని డాక్టర్ రామగురు వ్యాఖ్యానించారు. ధైర్యం, ఊహ, క్రమశిక్షణ, శ్రేష్ఠతకు నిబద్ధత పెంపొందించు కోవాలని ఆయన విద్యార్థులను ప్రోత్సహించారు. తన గురువు రవి శంకర్ ను ఉటంకిస్తూ, యువ ఇంజనీర్లు ఊహను క్రమశిక్షణ, స్వేచ్ఛ తో సమతుల్యం చేసుకోవాలన్నారు. సరైన సమయంలో, ఎంతో ఉపయుక్తమైన చర్చాగోష్ఠిని నిర్వహిస్తున్న గీతంను ఆయన అభినందించారు. విద్య, ఆవిష్కరణలపై దృష్టి పెట్టి, దేశ పురోగతికి అర్థవంతంగా దోహదపడేలా విద్యార్థులను ప్రేరేపించారు. స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్, కోర్ ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ రామశాస్త్రి వేదాల, చర్చాగోష్ఠి కన్వీనర్ ప్రొఫెసర్ ప్రీతి అంబరీష్ పర్వేకర్, సమన్వయకర్త డాక్టర్ ఎండీ. అక్తర్ ఖాన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. డాక్టర్ గాంధీ, కెప్టెన్ అంబరీష్, భారత వైమానిక దళానికి చెందిన వింగ్ కమాండర్ మనోహరన్, భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ పూర్వ శాస్త్రవేత్త డాక్టర్ శేషగిరిరావుతో సహా పలువురు విశిష్ట వక్తలు ఈ రెండు రోజుల సెమినార్ లో ఉపన్యసించనున్నారు.

## 24శాతం హెచ్ఆర్ఏ కోసం పీఆర్టీయు టీఎస్ వినతి



**పటాన్ చెరు, డిసెంబర్ 18 (సిరి న్యూస్) :** తెలంగాణ ప్రభుత్వం 27 మున్సిపాలిటీ లను జీ ఎచ్ ఎం సి లో విలీనం చేస్తూ గెజిట్ విడుదల చేసినందున సంగారెడ్డి జిల్లాలోని బొల్లారం, తెల్లా పూర్, అమీన్ పూర్ మున్సిపాలిటీలు జీ ఎచ్ ఎం సి పరిధిలో విలీనం చేశారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జీ ఎచ్ ఎం సి పరిధి లోకి మార్పు చేసిన విస్తీర్ణంన కు 8 km దూరం వరకు విలీనం కాబడిన మున్సిపాలిటీ లలోని గ్రామాలు, పట్టణాలలో పనిచేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెరిగిన జీవన వ్యయం ననుసరించి ఆర్థిక ప్రయోజనం కలుగుటకు మూల వేతనం నందు 24% హెచ్ ఆర్ ఏ పొందుటకు అర్హత కలిగి ఉంటారు. అందులో భాగంగా అర్హులైన వారికి సి సీ ఏ మంజూరు చేయాలని, అలాగే అందుకు అనుగుణంగా ఉత్తర్వుల విడుదల గాను సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఎ.ప్రావీణ్యకి పీ ఆర్ టీ యు టీ ఎస్ జిల్లా శాఖ పక్షాన జిల్లా అధ్యక్షులు ఎ.మాణయ్య ఆధ్వర్యంలో ఒక బృందం ప్రాతినిధ్యం చేస్తూ వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ స్పందిస్తూ... ఈ విషయం లో సమగ్ర పరిశీలన గావించి త్వరి తగతిన నిర్ణయం తీసుకుంటామని చెప్పారు . అలాగే గ్రామ పంచాయతి ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుట లో సహకరించిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. స్టేజ్-2 అధికారులకు అతి తక్కువ రెమ్యునరేషన్ విషయాన్ని వారి దృష్టికి తీసుకురాగా వారికి 1000/- అదనంగా ఇవ్వనున్నట్లు కూడ తెలిపారు. ఈ కార్యక్రమం లో పీ ఆర్ టీ యు టీ ఎస్ పటాన్ చెరు మండల శాఖ అధ్యక్షులు మహారెడ్డి విఠల్ రెడ్డి, రామచంద్రాపురం మండల శాఖ ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, అమీన్ పూర్ మండల శాఖ అధ్యక్షులు ఆనంద్, జిన్నారం మండల శాఖ ప్రధాన కార్యదర్శి పవన్ రాజ్, రాష్ట్ర బాధ్యులు త్రిశూల్, మొగులయ్య, బ్రహ్మ ఋషి, రామకృష్ణారెడ్డి , దేవదాస్, రాజమల్లు, తదితరులు పాల్గొన్నారు.

## కర్దనూర్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు

- **ముఖ్యఅతిథిగా పాల్గొన్న పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్**





**పటాన్ చెరు, డిసెంబర్ 18, (సిరి న్యూస్) :** పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని కర్దనూర్ గ్రామంలో గురువారం రాత్రి పాస్టర్ మాథ్యూ, నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలలో పటాన్ చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సెమీ క్రిస్మస్ కార్యక్రమంలో కేక్ కట్ చేసి సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని శాంతి నగర్ కాలనీలో గల సీ ఎస్ ఐ చర్చి పాస్టర్, చర్చి సభ్యులు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ని మార్యాధ పూర్వకంగా వారి నివాసంలో కలవడం జరిగింది. ఈ సందర్భంగా 21వ తేదీన తమ చర్చిలో జరిగే సెమీ క్రిస్మస్ వేడుకలలో ముఖ్య అతిథిగా పాలొనాలని ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించారు. అనంతరం కార్పొరేటర్ తో కేక్ కట్ చేయించి ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.